# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 2, ఫిబ్రవరి 2026




## రూ.20 కోట్లతో సోలార్ స్కీం ప్రారంభం

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేటలో విలేజ్ సోలార్ స్కీంను సర్పంచ్ నలమల రాజు ప్రారంభించారు. మంచిర్యాల నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మోడల్ విలేజ్ సోలార్ స్కీంభాగంగా వెంకట్రావు పేట విలేజ్‌లో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు వెంకట్రావుపేట సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రారంభించుకోవడం జరిగింది. మోడల్ సోలార్ విలేజ్ స్కీంలో భాగంగా ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ నలిమెల రాజు మాట్లాడుతూ.. పీజీ రెడ్ సంస్థ ఆధ్వర్యంలో సుమారుగా ఒక్క కనెక్షన్ 1 లక్ష 97 వేలు వ్యయంతో మొత్తం మిగతా 2లో..









## కేసీఆర్‌కు సిట్ నోటీసులపై..

# వెల్లువెత్తిన నిరసనలు..

- నల్ల జెండాలతో నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం
- జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణుల ధర్నాలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేయటాన్ని నిరసిస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం ఆందోళనలు చేపట్టారు. నల్ల జెండాలు, ప్లకార్డులతో ప్రధాన విధుల గుండా ప్రదర్శన నిర్వహించారు, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నినాదాలు చేశారు. కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యలు ఆపాలని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమం మీద దృష్టి వహించకుండా కేసుల పేరుతో ప్రశ్నించే గొంతుకను ప్రశ్నించకుండా చేసి రైతుబంధు పథకాన్ని ఎగ్గొట్టడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని వాపోయారు.

లోపలి పేజీల్లో..

## మేడారాన్ని తలపించిన పాలవాగు సమ్మక్క-సారలమ్మ జాతర

* గత 40 ఏళ్లుగా వైభవంగా కొనసాగుతున్న ఆర్.కే-1ఏ జాతర
* అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి వివేక్, విప్ బాల్క సుమన్, పలు రాజకీయ నాయకులు

**మందమర్రి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

మందమర్రి మండలం పాలవాగు సమీపంలోని ఆర్. కే-1ఏ గని వద్ద నిర్వహించిన సమ్మక్క-సారలమ్మ జాతర మేడారాన్ని తలపించేలా ఘనంగా జరిగింది. గత 40 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ జాతరను ఈసారి కూడా సింగరేణి యాజమాన్యం అత్యంత వైభవోపేతంగా నిర్వహించింది. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరకు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు జిల్లా, రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని మిగతా 2లో..



## ఆదివాసీల ఆరాధ్య దైవం గాందారి ఖిల్లా మైసమ్మ

- బిఆర్ఎస్ హయాంలోనే ఖిల్లా అభివృద్ధి
- బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం పర్యాటక కేంద్రంగా గాందారి ఖిల్లా: బాల్క సుమన్



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

ఆదివాసిల ఆరాధ్య దైవం గాంధారి ఖిల్లా మైసమ్మ అని చెన్నూరు మాజీ ఎం.ఎల్.ఏ, బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి సమీపన, బొక్కల గుట్ట దట్టమైన అటవీ ప్రాంతంలో కొండల పై కొలువు దీరిన గాందారి చల్లా మైసమ్మ జాతర ను ప్రతి ఏటా మాఘ శుద్ధ పౌర్ణమి (దేవుళ్ళ పున్నం) నాడు ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఆదివారం జాతర మిగతా 2లో..

# రూ.20 కోట్లతో సోలార్ స్కీం ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

1160 కనెక్షన్లకు (20 కోట్ల) శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రేమ్ సాగర్ రావు దత్తత గ్రామం అయిన వెంకట్రావుపేట్ పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకున్నందుకు సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఎమ్మెల్యేకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడి ప్రభాకర్, ఏ ఈ గణేష్, లైనింగ్ ఇన్స్పెక్టర్ రవికుమార్, లైన్మెన్ మలక సతీష్, సర్పంచ్ నలిమెల రాజు, అంకతి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోన తిరుమల, సభ్యులు బోడకుంటి మారుతి రేగుంట రమేష్, తోట దివ్య, మీసా శ్రీనివాస్ గొర్ల అమ్మాయి, బెడిగం రామయ్య, పుష్పలత రవి, మాజీ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూత్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# మేడారాన్ని తలపించిన పాలవాగు సమ్మక్క-సారలమ్మ జాతర

(మొదటిపేజీ తరువాయి)

మొక్కులు చెల్లించారు. మేడారంలో ఎంత ప్రాచుర్యం ఉందో ఆర్.కే-1ఏ ప్రాంతంలోనూ అంతే స్థాయిలో ఈ జాతర ప్రత్యేక గుర్తింపు సంతరించుకుంది. ఆర్.కే-1ఏ సమ్మక్క-సారలమ్మ జాతరకు సుమారు 40 సంవత్సరాల చరిత్ర ఉంది. 1988 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకులు కలకుంట్ల సురేందర్ రావు, అప్పటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఎల్లా గౌడ్ల ఆధ్వర్యంలో ఈ జాతర ప్రారంభమైంది. జాతర సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఏఐటీయూసీ నాయకులు సీతారామయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవార్లను దర్శించుకున్నారు.

అదేవిధంగా విప్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు కూడా సమ్మక్క-సారలమ్మలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో సింగరేణి యాజమాన్యం జాతరకు కావలసిన అన్ని మౌలిక వసతులను సమర్థవంతంగా కల్పించింది. ఆర్.కే-1ఏ వద్ద సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా, క్రమబద్ధంగా నిర్వహించినందుకు సింగరేణి యాజమాన్యాన్ని భక్తులు, స్థానిక ప్రజలు విశేషంగా కొనియాడారు.

# ఆదివాసీల ఆరాధ్య దైవం గాందారి ఖిల్లా మైసమ్మ

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించగా బాల్క సుమన్ గాందారి చల్లా జాతర ను సందర్శించారు. కాల భైరవ స్వామికీ మొక్కులు చెల్లించి, సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో సుమన్ చెన్నూరు శాసన సభ్యుడిగా, ప్రభుత్వ విప్‌గా వ్యవహారించిన సమయంలో గాందారి చల్లా ప్రాంత అభివృద్ధికి పాటు పడినట్లు తెలియజేశారు. అభివృద్ధిలో భాగంగానే బొక్కల గ్రామ వద్ద ఉన్న పెద్ద వాగు (రాళ్ళ వాగు నది) పై కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించి, బొక్కల గుట్ట గ్రామం నుండి గాందారి చల్లా వెళ్లే మార్గంలో కొంత వరకు బి.టి రోడ్ నిర్మించినట్లు తెలిపారు. వీధి దీపాల ఏర్పాటు కొరకు విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేసి, చల్లా మైసమ్మ జాతర సక్రమంగా నిర్వహించెందుకు కృషి చేసినట్లు తెలిపారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం జాతర సమయంతో పాటు, ఇతర సమయాల్లో పర్యాటకులు సందర్శించే విధంగా గాందారి చల్లా ప్రాంతాన్ని శిల్పరామం తరహాలో పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాతన్‌పల్లి మాజీ సర్పంచ్ జాడి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్‌లు పోగుల మల్లయ్య, బోయినిపల్లి అనిల్ రావు, రెవెల్లి ఓదెలు, జిలకర మహేష్, ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు భార్గవ్, ఆ సంఘం నాయకులు భీమ్ సీన్, రాజ్ కుమార్, బి.ఆర్.ఎస్ నాయకులు పల్లె భూమేష్, రాజా రమేష్, బి.ఆర్.ఎస్ యువ నాయకులు దేవి సాయి కృష్ణ, మణి కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సిర్పూర్(టి), ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో విడలేమంటూ వీడ్కోలంటూ వెళ్లిపోతున్నాము. చిలిపితలపు చివరి మలుపులో అంటూవిడిపోయిన19981999 సిర్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం రోజున సిర్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా జరిగింది. 27 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు పూర్వ గురువులు ఒకే వేదికపై కలిసి ఆనాటి తీపి జ్ఞాపకాలు పంచుకున్న వైనం అద్భుతంగా ఆకట్టుకుంది. ఆనాటి చిన్ననాటి విద్యార్థి దశ చిలిపి చేష్టలు పూర్వ విద్యార్థులు పూర్వ గురువులు తో కలిసి తీపి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. 1999 బ్యాచ్కు చెందిన ఆనాటి పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడి ఎంతోమందికిస్ఫూర్తి ఇచ్చిన వారి అనుభవాలు అనుభూతులు ఈ సందర్భంగా పంచుకున్నారు. పూర్వపు గురువులు సైతం ఆనాటి పూర్వ విద్యార్థుల క్రమశిక్షణ గురించి ప్రశంసించారు.గురువు అనే పదానికి వన్నె తెచ్చిన ఆనాటిపూర్వ గురువుల ఉత్తమ ప్రతిభ ఉన్నత విలువలతో కూడిన బోధనవిధానాలను పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకొనిప్రశంసలతో కొనియాడారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పూర్వ గురువులైన సత్యనారాయణ తుఫాల్జైమత్ కిష్టయ్య సాంబశివరావు ధనలక్ష్మి ప్రత్యేక మెమొంటోలతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 27 సంవత్సరాల పూర్వ విద్యార్థుల సమ్మేళన వేడుకలను ఘనంగా నిర్వహించిన నిర్వహణ కమిటీ అధ్యక్షులు అమీర్ అహ్మద్ ఉపాధ్యక్షుడు హరికృష్ణ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీకాంత్ భోగ మహేష్ సాగర్ దుర్గా ఇఫాక్ సరోజ జ్యోతి విజయలక్ష్మి అర్చన మాధవి గురువులు ప్రతి ఒక్కరు అభినందించారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



34వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తున్న జనక్ ప్రసాద్

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే కార్మిక వాడల అభివృద్ధి: జనక్ ప్రసాద్

## 34వ డివిజన్ ఎన్నికల ప్రచారం, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**నస్పూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్ (నస్పూర్) కాంగ్రెస్ అభ్యర్థి అగల్ డ్యూటీ రాజుకు మద్దతుగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రచారం నిర్వహించారు. కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని సింగరేణి కార్మికులను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే కాలనీల్లో మౌలిక వసతులు, రోడ్లు, విద్యుత్ దీపాలు, విద్యా వైద్య సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన స్పష్టం చేశారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కృషి చేస్తున్నారని జనక్ ప్రసాద్ తెలిపారు. ఆసియాలోనే అత్యుత్తమ స్మశాన వాటిక ఏర్పాటుతో పాటు ఐటీ పార్క్, ఆటో నగర్, ఇంటర్నేషనల్ ఫిష్ పాండ్, విద్యా సంస్థల నిర్మాణం వంటి పనులు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. పట్టణంలో రోడ్ల వెడల్పు చేపట్టి హైవేలతో అనుసంధానం చేస్తున్నారని వివరించారు. ఈ అభివృద్ధి పరంపర కొనసాగాలంటే కార్పొరేషన్‌లోని 60 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల సమస్యలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో చర్చించినట్లు ఆయన వెల్లడించారు. మెడికల్ బోర్డు ద్వారా 95 శాతం ఇన్ వాలిడేషన్ చేయడం, పెర్క్స్ పై ఆదాయపు పన్ను మినహాయింపు, కోర్టు కేసుల పరిష్కారం, సొంతింటి పథకం అమలు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. ఇతర పార్టీల మాయ మాటలు నమ్మవద్దని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రేమ్ సాగర్ రావు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు జెట్టి శంకర్రావు, సిహెచ్ భీమ రావు, గరిగే స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, ఏను రవీందర్ రెడ్డి, పేరం రమేష్, జీవన్ జోయెల్, లేగల శ్రీనివాస్, చల్ల జయభరత్ రెడ్డి, మనోజ్, రావుల అనిల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు అన్ని పార్టీలు 56 శాతం టికెట్లు ఇవ్వాలి

**జన్నారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు అన్ని పార్టీలు 56 శాతం టికెట్లు ఇవ్వాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోదూరి చంద్రయ్య అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 56 టికెట్లు కేటాయించాలని కోరినారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని కోదూరి చంద్రయ్య స్పష్టం చేశారు. బీసీలకు 42 రిజర్వేషన్స్ చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. అయితే ఆ హామీ అమలు చేయకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం బాధాకరమని చంద్రయ్య అన్నారు. చట్టపరంగా సాధ్యం కాకపోతే పార్టీల పరంగా అయిన బీసీలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 56 శాతం బి ఫారంలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని జనరల్ స్థానాల్లో కూడా బీసీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేసినారు అలాగే మున్సిపల్ చైర్మన్ పదవుల్లో 117 లో కనీసం 68 స్థానాల్లో బీసీలకు కేటాయించాలని కోరినారు కాంగ్రెస్ పార్టీ ఈ దామాషా పద్ధతిని అనుసరించడం వలన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కూడా తమ పార్టీల ద్వారా 56 శాతం రిజర్వేషన్స్ పార్టీ టికెట్లు ఇచ్చి అమలు చేస్తూ పార్టీ టికెట్లు కేటాయిస్తూ బీఫారంలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కదార్ల నరసయ్య, జన్నారం మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి, పద్మశాలి సంఘం సీనియర్ నాయకుడు లసెట్టి సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ కంసాలి సంఘం ముఖ్య నాయకులు కట్టా వెంకటేశ్వర్లు, శ్రీరాముల అజయ్, ఉప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## భీమన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నెరడిగొండ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

మండలంలోని బుగ్గారం గ్రామంలో నిర్వహించిన భీమన్న జాతరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సర్పంచ్ కృష్ణ నాయక్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురు సాహెబ్ బండారలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నెరడిగొండ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

మండలంలోని కిష్టపూర్ గ్రామంలో నిర్వహించిన గురు సాహెబ్ బాబా బండార కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మథుర సమాజ్ సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొల్లమాడలో ఘనంగా బోనాల జాతర

**నర్సాపూర్(జి), ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

మండలంలోని గొల్లమాడ గ్రామంలో 21వ వార్షికోత్సవ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటింటా బోనాలతో తరలివచ్చారు. డీజే, డప్పు చప్పుళ్ల మధ్య గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఏడుగురు అక్కచెల్లెళ్ల అమ్మవార్ల తమ్ముడైన పోతురాజుకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా మహాలక్ష్మి అమ్మవారు విరాజిల్లుతున్నారని భక్తులు పేర్కొన్నారు. వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞాలు నిర్వహించగా, నవభారత్, వేదవ్యాస పాఠశాల విద్యార్థులు అమ్మవారి అవతారాలను ప్రదర్శించారు. వేపకొమ్మలు పట్టుకొని పిల్లలు చేసిన నృత్యాలు, అబ్బాయిల పోతురాజు వేషధారణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసంతలక్ష్మయ్య, ఉప సర్పంచ్ బట్టి భూమన్న, నాకిడి రమేష్, నాకిడి నవీన్, కత్తూరు లక్ష్మణ్, పాపెన్ రాజేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిరికొండ టీడీపీ మండల అధ్యక్షుడు గుండెపోటుతో మృతి

**సిరికొండ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**



సిరికొండ నూతన మండల టీడీపీ అధ్యక్షుడు షేక్ అలీ (టోనీ) (53) గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం ఆయనకు అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంతో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. షేక్ అలీ టీడీపీలో క్రియాశీలకంగా పనిచేస్తూ నూతనంగా ఏర్పాటైన సిరికొండ మండల టీడీపీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గతంలో జిల్లా టీడీపీ కమిటీలో కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు. సిరికొండ మండలంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని స్థానిక నాయకులు, కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు.



## నస్పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**నస్పూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

నస్పూర్‌లోని నాగార్జున కాలనీ సింగరేణి ప్రాణహిత స్టేడియంలో ఆదివారం నస్పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. నస్పూర్‌లో మొదటిసారి నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 8 జట్లు పాల్గొంటున్నాయి. నిర్వాహకులు, సీనియర్ క్రీడాకారులు ఆయా జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఈ పోటీలను ఏర్పాటు చేయడం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ గద్దం సాయి, లడ్డ సాయి, ఎర్ర సంతోష్, సోము, జగన్, సాగర్, కుమార్, ధ్రువ సాయి, డానీ, అభిలాష్, వెంకట్ సాయి, ఎంబడి గోపికృష్ణ పాల్గొన్నారు.

## బాల్యమిత్రునికి చిరు సన్మానం

**సారంగాపూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన దౌడు నర్సా రెడ్డి ఉపసర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా, ఆయన పదవ తరగతి చదివిన బీరవెల్లి పాఠశాల పూర్వ మిత్రులు చిరు సన్మానం చేశారు. తమ బాల్యమిత్రుడు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ మిత్రులు పాల్గొన్నారు.



దౌడు నర్సారెడ్డిని సన్మానిస్తున్న మిత్రులు

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

**సారంగాపూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాలలో వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం గ్రామంలో వీధుల గుండా పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు.



## చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలి

**జన్నారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్సిపి నాయకుడు అంబటి రాంబాబు పై చర్యలు తీసుకోవాలని టిడిపి ఆదిలాబాద్ పార్లమెంట్ కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రపంచంలోని అన్ని దేశాలు రాష్ట్రం వైపు చూసేలా పాలన సాగిస్తున్న చంద్రబాబు, ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు చంద్రబాబు ఆదర్శం. కానీ అలాంటి రాష్ట్రంలో మళ్లీ బూతుల సంస్కృతిని వైసిపి నేతలు తెరపైకి తెస్తున్నారని, రాజకీయాన్ని కలుషితం చేస్తూ గొడవలు అత్యలకు వైసిపి ప్రయత్నిస్తోందని అన్నారు. అంబటి రాంబాబు ఒక ఆంబోతుల ప్రవర్తిస్తు చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నారని అతనిని రాజకీయాల నుంచి బహిష్కరించాలని అన్నారు. గత ఎన్నికల్లో వాళ్ల ప్రవర్తన వల్లే ప్రజలు వారిని 11 స్థానాలకే పరిమితం చేసిన అయినా వారి బుద్ధి మారడం లేదని అన్నారు. ప్రజలు వీళ్ళని చీకొట్టిన కూడా ప్రవర్తన మారడం లేదని ఇలాగే ఉంటే వచ్చే ఎన్నికల్లో వీళ్ళకి సింగిల్ డిజిట్‌కే పరిమితం చేస్తారని అన్నారు.



# బిఆర్ఎస్ నాయకుల నిరసనలు







**తాండూర్, ఫిబ్రవరి 1, ప్రభావవార్త :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను, వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ నాయకులపై విచారణలు, కేసులతో వేధింపులకు గురి చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఐబీ కేంద్రంలో బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ పేరుతో సిట్ ను ఉసిగొలుపుతూ నాయకులను ఇబ్బందుల గురి చేస్తోందని మండిపడ్డారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజలకు కేసీఆర్ పాలనతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దత్తుమూర్తి, మాజీ ఎంపీపీ ప్రణయ్, ఉప సర్పంచ్ గట్టు సంతోష్, మాజీ ఎంపిటీసీలు శంకర్, నారాయణ, నాయకులు రాజన్న, బోడ సతీష్, మణి కుమార్, దుర్గం శ్రీను, ఎల్క రాంచందర్, చింటూ, బాబూ ఖాన్, భరత్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు నాయకులు నినాదాలు చేస్తూ, నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన మాజీ సీఎంపై కక్ష సాధింపు చర్యలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కనపెట్టి కెసిఆర్ పై సిట్ పేరుతో నోటీసులు పంపి వేధింపులకు గురి చేస్తోందని అన్నారు. ఇట్టి విషయంపై మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు తాము నిరసన వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఫోన్ ట్యాపింగ్ అనేది లేదని చెప్పినప్పటికీ అక్రమంగా కేసు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమీరోద్దిన్, జావిద్ అలీ ఖాన్, సకారాం, బశరథ్, సోయం చిన్నయ్య, ఓం ప్రకాష్, శేఖర్, అనంతరావు, లంగారి శ్రీనివాస్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

**లింగాపూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడాని నిరసిస్తూ లింగాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం ఆందోళన చేపట్టారు. నల్ల జెండాలు, ప్లకార్డులతో ప్రధాన విధుల గుండా ప్రదర్శన నిర్వహించారు, ప్రభుత్వ వైఖరి నీ ఖండిస్తూ నినాదాలు చేశారు, కెసిఆర్ పై కక్ష సాధింపు చర్యలు ఆపాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమం మీద దృష్టి వహించకుండా కేసుల పేరుతో ప్రశ్నించే గొంతుకను ప్రశ్నించకుండా చేసి రైతుబంధు పథకాన్ని ఎగ్గొట్టడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని వాపోయారు మునిసిపల్ ఎన్నికలలో ఒట్లు రాబట్టడానికి కెసిఆర్ పై బురద జల్లి గెలవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని తెలిపారు.

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని పక్కదారి పట్టించేందుకు సిట్ పేరిట బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేయటాన్ని నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ లో నల్ల జెండాలతో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. కేసీఆర్‌కు పంపిన సిట్ నోటీసులు బూటకమని, ఆ నోటీసుల కాపీలను నిరసనకారులు బహిరంగంగా రోడ్డుపై తగులబెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ నెపంతో కేసీఆర్ ను విచారణకు పిలవడాన్ని కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలపై రాజకీయ కక్షసాధింపు కోసం సంబంధంలేని ఫోన్ ట్యాపింగ్ కేసును అక్రమంగా బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో కేసీఆర్ అభివృద్ధి చేస్తే రేవంత్ సర్కార్ రెండేళ్లలో దాన్ని సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ సాధకుడిపై జరుగుతున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వారు ప్రకటించారు.

**జైపూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై అక్రమ కేసులు బనాయించి, విచారణ పేరుతో సిట్ విచారణ పేరుతో కెసీఆర్‌కు తీవ్ర మనోవేదన కలిగిస్తున్న, రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు నిరసనగా ఆదివారం మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు బైటాయించి, నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పిలుపు మేరకు జైపూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యర్యంలో నిరసన తెలియజేసీ రాస్తారోకో చేసి ధర్నా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జైపూర్ మండల నాయకులు మేడి తిరుపతి, అరవింద రావు నాయకులు పాల్గొన్నారు.

**వేమనపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీట్ నోటీసులు ఇవ్వడం సరైంది కాదని బిఆర్ఎస్ శ్రేణులు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిట్ పేరుతో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు పాల్పడుతుందని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిన నాయకుడిపై రాజకీయ వేధింపులకు పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణ ప్రదాతపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు కుబిడే మధుకర్, కుబిడే వెంకటేశం, కొండగొర్ల బాపు, బోర్కుటి సంతోష్, గొంతు మేర, నాయకులు ఒడిల సుధాకర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నార్నూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై సాయి నాయకత్వంలోని పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకొని అప్రమత్తంగా వ్యవహరించింది. ఆందోళనకారులను సమయస్ఫూర్తితో అడ్డుకొని దిష్టిబొమ్మను కాల్చివేయకుండా పోలీసులు కాపాడారు. పోలీసుల తక్షణ చర్యలతో పరిస్థితి అదుపులోకి రావడంతో మండల కేంద్రంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగలేదు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై సాయి బృందం సమర్థవంతంగా పరిస్థితిని నియంత్రించింది.

**బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ మండల యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య అని విమర్శించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే యావత్ తెలంగాణ ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయన్న, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ చట్ల వినీల్, మల్లేష్, రవి, శ్రీనివాస్, సుకుమార్, ప్రభాకర్, విట్టల్, తరుణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**నర్సాపూర్(జి), ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ నిరసన చేపట్టారు. జాతీయ రహదారి 61పై పార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది. వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దీక్షిత్ పటేల్, బర్కంట రాము యాదవ్, శీను, ముత్యం రాజు, దళితులు పాల్గొన్నారు.

**జైనూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

రాజకీయ కుట్రలో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్ అధికారులతో ఫోన్ ట్యాపింగ్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును విచారణకు పిలుస్తున్నారని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు తెలిపారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు సిట్ అధికారులు నిర్వహిస్తున్న విచారణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జైనూర్ మండల కేంద్రంలోని కొమరం భీం చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కనక యాదవరావుతో పాటు నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని, హామీల అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. రాష్ట్ర రోకో నిరసన కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజులాల ప్రయత్నించగా, ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజులాల, మాజీ సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు మడవి భీమరావు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సారంగాపూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కక్ష సాధింపు చర్యలు చేపడుతోందని విమర్శించారు. అనారోగ్యంతో ఉన్న కేసీఆర్‌ను బలవంతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించడం సరికాదని హితవు పలికారు. అనంతరం ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా కూడలిలో ధర్నా చేశారు. ఈ క్రమంలో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, వంగ చంద్రశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, నరసయ్య, ప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, పోతారెడ్డి, భోజన్న, గంగాధర్, ధనుంజయ్, శ్రీధర్, సతీష్, కృష్ణ పాల్గొన్నారు.







# మందుబాబుల అడ్డాగా మైదానం

## మైదానాన్ని శుభ్రం చేసిన ఓం అష్టోత్తర యోగా పీఠ్ సభ్యులు

మంచిర్యాల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర స్థానిక మైదానంలో రాత్రిపూట మందుబాబుల అడ్డాగా మారింది. మద్యం తాగి ప్లాస్టిక్ బాటిల్స్, సీసాలు పొగలకొట్టడం, గ్లాసులు,ప్లేట్స్, న్యూస్ పేపర్ లాంటివి వదవేస్తూ ఉన్నారు. చెత్త చెదారంతో నిండిన మైదానాన్ని చూడలేక ఓం అష్టోత్తర యోగా పీట్ సభ్యులు భారీ ఎత్తున స్వచ్ఛందంగా పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొన్ని రోజులుగా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.ఉదయాన్నే మైదానానికి చేరుకున్న సభ్యులు శ్రమదానంలో పాల్గొన్నారు.మైదానంలో పడి ఉన్న ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లను ఏరివేసి సురక్షితంగా తరలించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే వ్యాయామం చేసే వారికి ఆరోగ్యం చేకూరుతుందని సభ్యులు పేర్కొన్నారు. స్థానిక యువతను, క్రీడాకారులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేశారు.

మైదానాన్ని అపరిశుభ్రం చేయవద్దని సందర్శకులకు విజ్ఞప్తి చేశారు. కేవలం ఒక్కరోజుతో ముగించకుండా, ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. యోగా పీట్ సభ్యుల సామాజిక బాధ్యతను స్థానిక ప్రజలు అధికారులు అభినందించారు. మనం నివసించే పరిసరాలను కాపాడుకోవడం మన బాధ్యత అని, యోగా అంటే కేవలం శారీరక వ్యాయామమే కాదు, సమాజ సేవ కూడా అని ఈ సందర్భంగా యోగా పీట్ ప్రతినిధులు సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంతో మైదానం ఇప్పుడు క్రీడాకారులకు, నడక సాగించే వారికి ఎంతో అనుకూలంగా మారింది. ఇప్పటికైనా స్థానిక పోలీస్ అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి రాత్రిపూట మందు తాగే మందు బాబుల ఆగడాలు జరగకుండా రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించి ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో యోగా పీట్ అధ్యక్షులు ముక్త వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కోదూరి శ్రీనివాస్, కోశాధికారి మల్యాల శ్రీపతి, విగ్నేష్, వెంకటకృష్ణ,రవీందర్ మహేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మైదానాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం



ఆపిల్ తోటను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కె. హరిత

## ఆపిల్ తోటను పరిశీలించిన కలెక్టర్

కెరమెరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

మండలం ధనోర గ్రామంలో ఆపిల్ తోటను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె .హరిత చిట్టిబాబు దంపతులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఆపిల్ మొక్కలను పరిశీలిస్తూ సేంద్రియ పద్ధతిలో సాగుచేస్తున్న వివిధ పంటలను కేంద్ర బాలాజీని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏ ఆపద వచ్చినా నేను సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆడ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



గాయపడిన శివరాం కు చికిత్స చేస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో ఒకరి గాయాలు

తాండూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :

తాండూర్ మండలంలోని అచ్చలాపూర్ గ్రామ సమీపంలో ఆదివారం భీమిని మండలంలోని వడాల చెన్నాపూర్ (గుర్ల గూడెం) గ్రామానికి చెందిన శివరాం ఫెన్సింగ్ పోల్ ను ఢీకొన్నాడు. శివరాంకు ముఖంపై ఫెన్సింగ్ వైరు కోసుకు పోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి సారయ్య, పైలట్ తిరుపతి తెలిపారు.

## బీసీలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ ఓబీసీ చైర్మన్, మాజీ కేంద్ర సహాయక మంత్రి హన్స్రాజ్ గంగారామ్ అహిర్ పేర్కొన్నారు. ఆదివారం కుమురంభీం జిల్లా కేంద్రానికి వచ్చిన నేపథ్యంలో బీజేపీ నాయకులు ఖాండ్రే విశాల్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించి అధికారికంగా ఉత్సవాలు నిర్వహించాలని కోరుతూ జాతీయ ఓబీసీ చైర్మన్ కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఖాండ్రే విశాల్, దుర్గ, రాధిక, బీసీ నాయకులు నవీన్, బీజేపీ నాయకులు గణేష్, జయరాజ్, జస్వంత్, మణికంఠ శశాంక్ తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న విశాల్



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

## అనుమతి లేకుండా నిరసన..
# 12 మందిపై కేసులు

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా వద్ద ముందస్తు అనుమతి లేకుండా రహదారిపై ఆదివారం ఆందోళనకు దిగిన 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం, ప్రజా రవాణాకు అంతరాయం కలిగించడం వంటి ఆరోపణలతో ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోమని, ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అన్నారు.

## పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడిగా చెట్‌పెల్లి క్రిష్ణ ఏకగ్రీవ ఎన్నిక

జన్నారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



జన్నారం మండలం పొనకల్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా చెట్‌పెల్లి క్రిష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జన్నారం మండల కేంద్రంలో పద్మశాలి కమిటీ సభ్యుల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా కందుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా అయ్యోరు శ్రీనివాస్, కోశాధికారిగా శెట్టిపల్లి రాజమౌళి, ప్రచార కార్యదర్శిగా దూస పరశురాం, బాలిన రాము, గౌరవ అధ్యక్షులుగా ఆడెపు లక్ష్మీనారాయణ, సంబారి అంజన్న ముఖ్య సలహాదారులుగా నరేందర్, సత్తన్న, వేణు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కృష్ణ మాట్లాడుతూ కమిటీ బలోపేతానికి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజావాణి రద్దు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నేపథ్యంలో ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు ఎన్నికల పనులలో నిమగ్నమై ఉన్నారని, తిరిగి ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## బాలాజీ వెంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే

రెబ్బెన/ఆసిఫాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

రెబ్బన మండలం గంగాపూర్ గ్రామంలో వెలసిన బాలాజీ వెంకటేశ్వర స్వామిని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆదివారం ఎమ్మెల్యేను అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రెబ్బన మండల అధ్యక్షులు పోటు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు దుర్గం భరద్వాజ్, అజ్మీరా బాపూరావు, మాదాసు రవీందర్, ఉపసర్పంచ్ వరలక్ష్మి దుర్గారావు, పుప్పాల శంకరయ్య, మధునయ్య, సంఘం శ్రీను, బోర్కుటే తిరుపతి, సత్యనారాయణ, వినోద్ జైస్వాల్, ఆనంద్, మన్యం పద్మ, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కోవలక్ష్మి, కుటుంబ సభ్యులు

# ఎస్టిపిపి క్రికెట్ లీగ్ విజేత థండర్ టైటాన్స్

**జైపూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో జరుగుతున్న 12వ సీజన్ క్రికెట్ లీగ్ పోటీల్లో ఆదివారం తుది పోరు జరిగగా పి.ఎం.పి.ఎల్ థండర్ టైటాన్స్ జట్టు విజయం సాధించింది. గత పది రోజులుగా క్రికెట్ అభిమానులను ఎంతగానో అలరించాయి. ఫైనల్‌కు ముందు, ఉదయం సింగరేణి, పీఎంపిఎల్ హెచ్ఓడిల మధ్య స్నేహపూర్వక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో సింగరేణి హెచ్ఓడి జట్టు, పీ.ఎం.పి.ఎల్ హెచ్ఓడి జట్టు పై విజయం సాధించింది. సింగరేణి హెచ్ఓడి జట్టుకి ఈడి చిరంజీవ నాయకత్వం వహించారు. అనంతరం ఫైనల్‌కు చేరుకున్న పీఎంపిఎల్ థండర్ టైటాన్స్ సి.ఐ.ఎస్.ఎఫ్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన థండర్ టైటాన్స్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. థండర్ టైటాన్స్ బాట్స్‌మన్ ముకేష్ బాబు 28 బంతులాడి 4 ఫోర్లు 1 సిక్సర్‌తో 41 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన సి.ఐ.ఎస్.ఎఫ్ జట్టు 120 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలయ్యింది. బౌలింగ్‌లో ముకేష్ బాబు 2 వికెట్లు తీసాడు. అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్‌లో ఉత్తమ ప్రదర్శన చేసిన ముకేష్ బాబు కి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు వారించగా ఈ అవార్డుని ఎస్టిపిపి ఈడి కే చిరంజీవి చేతులమీదుగా అందుకున్నారు. రన్నర్స్‌గా సి.ఐ.ఎస్.ఎఫ్ రెండవ రన్నర్స్‌గా ఎస్టిపిపి ఛాంపియన్స్ జట్లు ట్రోఫీని గెలుచుకున్నాయి. అలాగే ఈ సీజన్ మొత్తంలో బ్యాటింగ్లో, బౌలింగ్, ఫీల్డింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన అమిత్ యాదవ్ (సి.ఐ.ఎస్.ఎఫ్)కి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు, బెస్ట్ ఫీల్డర్ అవార్డు వరించింది. బ్యాటింగ్‌లో 154 పరుగులు చేసిన ప్రిన్స్ పవన్‌కి బెస్ట్ బాట్స్ మాన్‌గా, అత్యదిక వికెట్లు (12 వికెట్లు) తీసిన ప్రశాంత్ కుమార్ బెస్ట్ బౌలర్‌గా అవార్డ్ అందుకున్నాడు. ఎస్టిపిపి క్రికెట్ లీగ్ 2026, 12వ సీజన్‌లో క్రిక్ హీరోస్‌లో 60 వేల పైచిలుకు మ్యాచ్‌లను వీక్షించారు. ప్రతి మ్యాచ్ క్రిక్ హీరోస్ లో స్కోర్ వివరాలు పెట్టడం జరిగిందని, ఈ సీజన్‌లో మొదటి సారిగా యూ ట్యూబ్ లైవ్ టెలికాస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్టిపిపి ఈడి చిరంజీవి ఈ మ్యాచ్‌లను ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించిన చీఫ్ కోఆర్డినేటర్ గా వ్యవహరించిన డి. పంతులా, కోఆర్డినేటర్లుగా వ్యవహరించిన సుబ్బారావు, ఎకే సింగ్‌లను అభినందించారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎస్టిపిపీ జిఎంనరసింహ రావ,అచల్ కపూర్, రాము, సింగరేణి ,పవర్మెక్ , పిఈఎస్, సిఐఎస్ఎఫ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో మ్యాచ్‌ను తిలకించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






కాంగ్రెస్ అభ్యర్థి పుట్ట యశోద తరపున ప్రచారం చేస్తున్న కొక్కిరాల సురేఖ

## రెండో డివిజన్‌లో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

### - పుట్ట యశోద గెలుపుకు కొక్కిరాల సురేఖ పిలుపు

**నస్పూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రెండో డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించింది. పార్టీ అభ్యర్థి పుట్ట యశోద తరపున జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని సురేఖ పేర్కొన్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అభ్యర్థి పుట్ట యశోదకు మద్దతుగా ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నర నారాయణ స్వామి దేవాలయంలో 141 జంటలతో సామూహిక హోమాలు

**జన్నారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

జన్నారం మండలం కలమడుగు గ్రామంలోని నర నారాయణ స్వామి దేవాలయంలో పురోహితులు కాకేరి రాజా నరేంద్ర శర్మ ఆద్వర్యంలో 141 జంటలతో హోమాలను నిర్వహించారు. కలమడుగు గ్రామంలో గోదావరి నదీ ఒడ్డున స్వయంభువుగా వెలసిన నర నారాయణుడు మహిమాన్వితుడు, భక్తుల కోరికలు తీర్చే దేవునిగా భక్తుల అపార నమ్మకం. అందుకే ప్రతీ సంవత్సరం నర నారాయణ స్వామి దేవాలయంలో జాతరను వేల మంది భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిపిస్తారు. శనివారం నాడు ప్రారంభమైన ఈ జాతరలో రెండవ రోజు ఆదివారం నాడు దేవాలయం ఆవరణలో పురోహితుల సమక్షంలో 141 జంటలతో హుమాలను నిర్వహించిన అనంతరం పురోహితులు కాకేరీ రాజ నరేంద్ర శర్మ హోమంలో కూర్చున్న జంటలను స్వామి వారి కృపా కటాక్షాలు కలగాలని దీవించారు.

## ఋష్య మూక పర్వతంపై వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలోని ఋష్యమూక పర్వతంపై ఆదివారం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. బొక్కలగుట్ట గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుంచి మంగళ వాయిద్యాలతో అలవేలుమంగ పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులతో ఋష్యమూక పర్వతం చేరుకొని గుట్ట పైన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని దాతల సహకారంతో బొక్కలగుట్ట గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 2000 మంది భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ బంధువులు అందరూ ఋష్యమూక పర్వతంపై నిర్మాణ దశలో ఉన్న బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పూర్తి చేయుటకు భక్తులందరూ సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు.






## పదో తరగతి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మండలంలో 10వ తరగతి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను యుఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ గీతాంజలి చేతుల మీదుగా ఆవిష్కరించారు. 2026 ఫిబ్రవరి 5 నుంచి 15 వరకు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో త్వరలో జరగబోతున్న బోర్డు పరీక్షలకు హాజరుకానున్న పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా యుఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ పరీక్షను నిర్వహించ బడుతున్నట్లు గర్ల్స్ కన్వీనర్ గీతాంజలి తెలిపారు. ఈ సందర్భంగా గర్ల్స్ కన్వీనర్ గీతాంజలి మాట్లాడుతూ... ఈ టాలెంట్ టెస్ట్ పరీక్ష రాయడం వల్ల విద్యార్థులు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని దూరం చేసుకోవడం జరుగుతుంది అన్నారు. నిజమైన పరీక్ష వాతావరణం అనుభవించడంతమసామర్థ్యాన్ని అంచనా వేసుకోవడం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం వంటి ప్రయోజనాలు పొందగలుగుతారని అన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అత్యంత జాగ్రత్తగ రూపొందించింది. ఈ పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉండే విధంగా రూపొందించబడింది. అన్ని పాఠశాల విద్యార్థులకు ఇది గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పూర్తి ఉత్సాహంతో పాల్గొని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

## ఆధ్యాత్మిక హోరు.. కాషాయమయమైన మండల కేంద్రం

**సిరికొండ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి హిందువు నైతిక బాధ్యత అని సంత్ నారాయణ్ మహారాజ్ తెలిపారు. సనాతన ధర్మ సేవా సమితి రెండవ వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం భారతీయ జీవన విధానానికి ప్రాతిపదిక అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. పూర్వీకులు అందించిన సాంప్రదాయాలను విస్మరించకూడదని సూచించారు. సనాతన ధర్మం అన్నింటికీ మూలమని, దాని గురించి తక్కువగా మాట్లాడకూడదని స్పష్టం చేశారు. అంతకుముందు మండల కేంద్రం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా హిందూ బంధువులంతా ఏకమై భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రతో పట్టణం పూర్తిగా కాషాయమయమైంది. భక్తులు ఎత్తిన జై శ్రీరామ్, జై జై హనుమాన్ నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

**లక్షెట్టిపేట ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మున్సిపాలిటీ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూరం చంద్రమోళి చేతి గుర్తుకే ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇల్లు ఇలాంటి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ పట్టణంలోని బాపురావువాడ, గోపెవాడ, శివాజీ నగర్, గోదావరి రోడ్‌లో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కాంగ్రెస్ నాయకులు పడాల కాంతయ్య, వెన్న వెంకటస్వామి, పోతరాజుల శీను, గోపే అశోక్, గెల్లు తిరుపతి, కూకట్ల మహేష్, తిరుపతి, ఎంబడి అశోక్, కుమార్, రామగిరి సత్తయ్య, మల్లయ్య, పల్లికొండ శంకర్, సంపత్ రెడ్డి, సురేష్, మల్లేష్, మహేష్, ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

